లెన్సో మీటర్‌ను ప్రారంభిస్తున్న అంతర్జాతీయ ప్రతినిధి బృందం

రేకుర్తి దవాఖానను సందర్శించిన అంతర్జాతీయ బృందం

విద్యానగర్, డిసెంబర్ 12 : రేకుర్తి కంటి దవాఖానను గురువారం అంతర్జాతీయ ప్రతినిధి తాష హెండింరిచ్, గ్లోబల్ గ్రాంట్స్ స్పెషలిస్టు సందర్శించారు. అనంతరం లెన్సో మీటర్‌ను ప్రారంభించారు. దవాఖానలోని పలు విభాగాలను సందర్శించి పని విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు బాగున్నాయని కితాబిచ్చారు. దవాఖానకు లయన్స్ అంతర్జాతీయ సంస్థ ద్వారా సహకారం అందిస్తామని తెలిపారు. కొండా వేణుమూర్తి, చిదుర సురేశ్, బొమ్మ పవన్‌కుమార్, ప్రకాశ్ హొల్లా, డాక్టర్ మురళీధర్‌రావు, ముక్క శరత్‌కృష్ణ, శివకాంత్, వినోద్ రాజిరెడ్డి, కోదండ రాములు, మోర భద్రేశం, తదితరులు పాల్గొన్నారు.

నేదునూరులో ఆరోగ్య మహిళా ..

తిమ్మాపూర్ రూరల్, డిసెంబర్ 12: మండలంలోని నేదునూరులో ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా ఆబా కార్డులు జనరేషన్‌తో పాటు మహిళలకు రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా. జువేరియా, ఏఎన్ఎంలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై శిక్షణ

తిమ్మాపూర్ రూరల్ , డిసెంబర్ 12 : మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల ప్రభుత్వ విద్య శిక్షణ సంస్థలో లర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ టెక్నాలజీస్ సహకారంతో చాత్రోపాధ్యాయులకు మహిళా సాధికారత, కృత్రిమ మేధస్సు అనే అంశంపై 20 గంటల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 122 మంది చాత్రోఉపాధ్యాయులు పాల్గొని శిక్షణ పొందారు. అనంతరం పాల్గొన్న శిక్షణార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. లర్నింగ్ ఫార్మేషన్ అసిస్టెంట్ మేనేజర్ సంజీవులు, మొండయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందజేత

సైదాపూర్, డిసెంబర్ 12 : మండలంలోని ఆకునూర్ కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. గంగిశెట్టి మధురమ్మ మొమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ ప్యాడ్‌లను అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు.
జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

LOST
తేది: 25-11-2024, సోమవారం రోజున గోదావరిఖనిలోని జిరాక్స్ సెంటర్ నుండి మా ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో నా యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ (నెం: 6092/1991) పోయినది. దొరికిన వారు సంప్ర: పిట్టల సదానందం, S/o. రాయమల్లు. సెల్: 99592 61561.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

హాస్టళ్లలో కొత్త డైట్ మెనూ ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, డిసెంబర్ 12 : జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో కొత్త డైట్ మెనూ ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. వసతిగృహాల ప్రత్యేకాధికారులు, వార్డెన్లతో కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అన్ని హాస్టళ్లలోని విద్యార్థులందరికీ ఒకే రకమైన ఆహార మెనూ అమలు చేయడం హర్షణీయమన్నారు. ఈ నెల 14న జిల్లాలోని 110 హాస్టళ్లలో నూతన డైట్ విధానం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించాలని, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించాలని సూచించారు. అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ, నాణ్యమైన సరుకులు హాస్టళ్లకు సరఫరా చేయాలని ఆదేశించారు. నాసిరకం పంపితే వెంటనే ఒప్పందం రద్దుచేయాలన్నారు. నీటి ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, సోలార్ వాటర్ హీటర్లు వినియోగించాలన్నారు. స్పెషలాఫీసర్లు హాస్టళ్లు సందర్శిస్తూ, విద్యార్థుల హాజరుశాతం పరిశీలించాలన్నారు. హాస్టళ్లలో మరమ్మతులు అవసరమైతే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో బీ వెంకటేశ్వర్లు, ఎస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నాగలేశ్వర్, డీఈవో జనార్దన్‌రావు, వసతి గృహాల ప్రత్యేకాధికారులు, సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల వినూత్న నిరసన

కలెక్టరేట్, డిసెంబర్ 12 : ఏరు దాటినంక తెప్ప తగలేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగడుతూ, మాజీ సర్పంచులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష నాలుగో రోజుకు చేరుకున్నాయి. కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న ఈ దీక్షలను గురువారం మాజీ సర్పంచుల జేఏసీ జిల్లా కన్వీనర్ జోగు లక్ష్మీరాజం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు చెవిలో పువ్వులతో నిరసన తెల్పుతూ, దీక్షలో పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీరాజం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన మాజీ సర్పంచులను ఆర్థికంగా ఇబ్బందుల పాలు చేయడం వెనుక ఆంతర్యమేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు తమ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే బిల్లులు విడుదల చేస్తామని ఇచ్చిన హామీ ఏడాది గడిచినా, అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. దీక్షల్లో జేఏసీ జిల్లా అధ్యక్షుడితో పాటు మాజీ సర్పంచులు పంచాల జగన్ మోహన్‌గౌడ్, మడ్లపల్లి గంగాధర్, ఎండీ నజీర్, వడ్లూరి ఆదిమల్లు, బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, జుట్టు లచ్చయ్య, కొంకటి శంకర్, సమ్మయ్య, బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డితో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పలువురు మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మాజీ సర్పంచ్‌లు

జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా లతారెడ్డి

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్12: పట్టణానికి చెందిన పులుగు లతారెడ్డి జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా నియమించారు. ఈ మేరకు ఎన్‌హెచ్ఆర్సీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య ఆదేశాలతో జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి ప్రణయ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పులుగు లతా రెడ్డి మాట్లాడుతూ, తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ హబీబ్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ జిల్లా వైస్ చైర్మన్‌గా..

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 12 : వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ జిల్లా వైస్ చైర్మన్‌గా పట్టణానికి చెందిన కోయల్‌కార్ శ్యామ్‌ను నియమిస్తున్నట్లు వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ ఫౌండర్, చైర్మన్ డా. నలమాస శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని జాతీయ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ వినియోగదారుడిని మేల్కొలిపే దిశగా పని చేయాలని, వినియోగదారులను అప్రమత్తం చేసేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే శ్యామ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం పెట్టి బాధ్యతలు అప్పగించినందుకు సంస్థ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వినియోగదారుల హక్కుల కోసం పోరాడుతానని చెప్పారు

పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం

మానకొండూర్, డిసెంబర్ 12: మండలంలోని గంగిపల్లి గ్రామానికి దుర్గా ప్రసవం కోసం గురువారం మానకొండూర్ పీహెచ్‌సీ వచ్చింది. పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆమెకు సాధారణ ప్రసవం చేయడంతో తలీ బిడ్డా క్షేమంగా ఉన్నారు. దుర్గా కుటుంబ సభ్యులు పీహెచ్‌సీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వైద్యాధికారులు సౌమ్య, డాక్టర్ సాల్మన్, సీహెచ్‌వో రాజునాయక్, సూపర్‌వైజర్ సరోజ, సిబ్బంది పాల్గొన్నారు.

అంతర విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలకు ఎంపిక

కొత్తపల్లి, డిసెంబర్ 12 : కేరళ రాష్ట్రంలో ఈ నెల 18 నుంచి 22 వరకు నిర్వహించే దక్షిణ అంతర విశ్వవిద్యాల యాల వాలీబాల్ పోటీలకు వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన విద్యార్థి ఎం వికాస్ ఎంపికైనట్లు పీడీ శ్రీనాథ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలకు చెందిన బీకాం విద్యార్థి ఎం వికాస్ శాతవాహన యూనివర్శిటీ వాలీబాల్ జట్టు తరుపున పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. విద్యార్థిని కళాశాల కరస్పాడెంట్ వీ ఆగంరావు, ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాస్ అభినందించారు.

పార్టీల నాయకులతో సమావేశం

మానకొండూర్, డిసెంబర్ 12: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా వార్డుల వారీగా డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల లిస్ట్ అభ్యంతరాలపై గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వరలక్ష్మి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటర్‌లిస్ట్‌పై అభ్యంతరాలు ఉంటే సలహాలు ఇవ్వాలని సూచించారు.

అనారోగ్యంతో జీపీ కార్మికుడి మృతి

మానకొండూర్ రూరల్, డిసెంబర్ 12 : మండలం ముంజంపల్లి పంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్న కుక్క సంజీవ్ (25) గురువారం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తండ్రి సైతం మరణించడంతో తల్లి సునీత కూడా పంచాయతీ పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తుంది. సునీతకు ఇద్దరు కుమారులు, పెద్ద కుమారుడు సంజీవ్, సంజీవ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని ప్రజాప్రతినిధులు పరామర్శించారు.

డిగ్రీ పరీక్షలు ప్రారంభం

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 12 : శాతావాహన యూనివర్శిటీ పరిధిలో డిగ్రీ ఐదో సెమిస్టర్, మూడో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమైనట్లు పరీక్షల నియంత్రణ అధికారి శ్రీరంగ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా, ఐదో సెమిస్టర్ పరీక్షల్లో 12,970 మంది విద్యార్థులు హాజరు కాగా, 689 విద్యార్థులు గైర్హాజరయ్యారని, మూడో సెమిస్టర్ పరీక్షల్లో 10599 మంది విద్యార్థులకు 433 మంది గైర్హాజరయ్యారని వివరించారు.

స్పెషల్ డ్రైవ్..

రాంనగర్ డిసెంబర్ 12 : కరీంనగర్ టౌన్ డివిజన్ పరిధిలో బుధవారం రాత్రి ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబీ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహన తనిఖీల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించారు. ఈ తనిఖీల్లో 54 వాహనాలను సీజ్ చేయగా, 18 మంది డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డారు. ఏసీపీలు గోపతి నరేందర్, మాధవి, ఇన్స్పెక్టర్లు కోటేశ్వర్, విజయ్ కుమార్, జాన్‌రెడ్డితో పటు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరామ మందిరంలో మేయర్ పూజలు

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 12 : శాతవాహన యూనివర్సిటీ సమీపంలో నగరపాలక సంస్థ మేయర్ సహకారంతో నిర్మాణం చేసిన శ్రీరామ మందిరంలో శ్రీ గోదా రామానుజ సహిత సీతా లక్ష్మణ రామచంద్ర ఉత్సవమూర్తుల ప్రతిష్ఠాపన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేటర్లు కొండపల్లి సరిత సతీశ్, కచ్చు రవి, నాయకులు మాధవ రావు, ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

26,977 మంది.. 56 కేంద్రాలు

- 15,16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు
- ఏర్పాట్లు పూర్తి చేసినయంత్రాంగం

కలెక్టరేట్, డిసెంబర్ 12 : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈనెల 15, 16 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లాలో 26,977 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానుండగా, వీరి కోసం 56 కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు రోజుకు రెండు సెషన్ల చొప్పున జరుగనున్న పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. నగరంతో పాటు సమీప మండలాల్లోని పలు విద్యా సంస్థల్లో పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలతో పాటు ధన్గర్‌వాడీ పాఠశాలలో సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సామగ్రి గురువారం జిల్లా కేంద్రానికి చేరగా, నోడల్ అధికారి, అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ సమక్షంలో ప్రశ్నపత్రాలు, ఇతర సామగ్రిని జిల్లాపరిషత్‌లో గల స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా నోడల్ అధికారితో పాటు పీఎన్‌వో, చీఫ్ సూపరింటెండెంట్‌లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లను నియమించారు. వీరికి కలెక్టరేట్ ఆడిటోరియంలో కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం శిక్షణ తరగతులు నిర్వహించారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలి.

బ్లాంకెట్ల పంపిణీ

విద్యానగర్, డిసెంబర్ 12 : ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్‌లోని గుడిసె ప్రాంతాల్లో నివసించే వారికి బ్లాంకెట్ల పంపిణీ చేశారు. సింజిత్‌వర్మ, ప్రణీత్‌వర్మ, సిద్ధార్థ వర్మ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మహిళా విభాగం అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, మాధవి తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, డిసెంబర్ 12 : మల్కాపూర్, చింతకుంట, కమాన్‌పూర్ గ్రామాలకు శుక్రవాం ఉదయం 9 నుంచి 11 వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ రఘు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పారిశుధ్య పనులను మరింత మెరుగుపర్చాలి

నగర కమిషనర్ చాహత్ బజ్ పాయ్

కార్పొరేషన్, డిసెంబర్ 12 : నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగుపర్చాలని కార్మికులు, అధికార సిబ్బందిని నగర కమిషనర్ చాహత్ బజ్ పాయ్ ఆదేశించారు. గురువారం కమిషనర్ నగరంలో పర్యటించారు. భగత్‌నగర్ వాటర్ టాంక్ ఏరియాతో పాటు కిసాన్‌నగర్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు శుభ్రమైన వాతావరణం కల్పించేలా నగరంలో పారిశుధ్య పనులు చేస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్య పనులు ఇంకా మెరుగు పరిచేలా శానిటేషన్ అధికార, సిబ్బంది కార్మికులు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు రాకుండ చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ వారీగా రోడ్లు పరిసర ప్రాంతాల్లో చెత్త లేకుండా కార్మికులు, సిబ్బంది శుభ్రం చేయాలన్నారు. నగరంలోని అన్ని ఒపెన్ డ్రైనేజీల్లో చెత్తను తొలగించడంతో పాటు దోమల లార్వాలు పెరగకుండా స్ప్రే, ఫాగింగ్ లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నివాస గృహాల చుట్టూ అపరిశుభ్రంగా ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. శానిటేషన్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆర్టీసీ డ్రైవర్ మృతి

చిగురుమామిడి, డిసెంబర్ 12 : మండలకేంద్రానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ బీస కనకయ్య (50) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీపీఐ మండల శాఖ కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి గురువారం ఎర్ర శాలువా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. కనకయ్య మృతి పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబానికి సీపీఐ అండగా ఉంటుందన్నారు. హుస్నాబాద్ మండల కార్యదర్శి గడిపె మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రాజయ్య, సీపీఐ నాయకులు గడ్డం రాంరెడ్డి, తేరాల సత్యనారాయణ, జంపయ్య, రాజమౌళి, మోహన్, రవీందర్, తదితరులున్నారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడి

చొప్పదండి, డిసెంబర్12: మండలంలోని రేవెల్లి గ్రామంలో కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ పోలీసులు, ఎస్ఐ విజయభాస్కర్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. కుంటాల అంజయ్య వద్ద రెండు లీటర్ల గుండుంబా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడుంబా తయారు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గంజాయి స్వాధీనం

రాంనగర్, డిసెంబర్ 12 : కరీంనగర్ అర్బన్ స్టేషన్ పరిధిలో ఖాన్‌పురాలో జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సీఐ కే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తనిఖీలో ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితులు ఎండీ రహీం (21), సయీద్ షోయబ్ అక్తర్ అను వ్యక్తుల వద్ద నుంచి 403 గ్రాముల ఎండు గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హెచ్‌సీ నగేశ్ గౌడ్, కానిస్టేబుల్స్ కుమార్ యాదవ్, ఖాసింబి, కమలాకర్, కమాలొద్దీన్, సంతోష్ సాయి పాల్గొన్నారు.

కారు, డీసీఎం ఢీ.. ముగ్గురికి గాయాలు

హుజూరాబాద్ రూరల్, డిసెంబర్ 12: మండలంలోని తుమ్మనపల్లి గ్రామశివారులో గల ఏకశిల పాఠశాల ముందు గురువారం రాత్రి కారును డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు కాగా, ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన సంజీవరెడ్డి తన కుటుంబ సభ్యులతో హుజూరాబాద్‌లో శుభకార్యానికి హాజరై కారులో తిరిగి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. ఈ ఘటనలో సంజీవరెడ్డి భార్య సరోజనకు తీవ్రగాయాలు కాగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది హుజూరాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు.

ప్రభుత్వ కళాశాల తనిఖీ

సైదాపూర్, డిసెంబర్12: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈవో జగన్మోహన్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్ డైరెక్టర్ ఇచ్చిన 90రోజుల యాక్షన్‌ప్లాన్ అధ్యాపకులు అమలు చేయాలన్నారు. ప్రిన్సిపాల్ మహేందర్, అధ్యాపకులు ఉన్నారు.

మాదిగల హక్కుల కోసం పోరాడాలి

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్12: మాదిగ కులస్తులంతా ఏకం కావాలని, మన హక్కుల కోసం పోరాడాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, తిప్పారపు సంపత్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మాదిగల హక్కుల సాధన కోసం మాదిగలను ఏకతాటికి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 15న పట్టణంలోని మధువని గార్డెన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులుగా, వివిధ రాజకీయ పార్టీలో, ప్రజా సంఘాల్లో, కుల సంఘాల్లో పనిచేస్తున్న మాదిగలంతా ఏకమై తమ గొంతును వినిపించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మాదిగల హక్కులకు సంబంధించి కీలక అంశాలపై తీర్మానాలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి సంపత్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రామచంద్రం, పాల్గొన్నారు.

68వ జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు వెళ్లి విద్యార్థులు

కొత్తపల్లి, డిసెంబర్ 12 : ఢిల్లీ వేదికగా డిసెంబర్ 17 నుంచి 21 వరకు జరిగే 68వ జాతీయస్థాయి అండర్-17 బేస్‌బాల్ పోటీలకు వెళ్లి విద్యార్థులు ఎంపికయ్యారని పీడీ ఎండీ యూనిస్ పాషా పేర్కొన్నారు. నవంబర్ 7 నుంచి 9 వరకు నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న వెళ్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు కే సాయి చరణ్, జే హసిని ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, డీఈవో సీహెచ్ వీ జనార్దన్‌రావు తదితరులు అభినందించారు.

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్12 : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు రూ. 7600 కోట్లు వెంటనే విడుదల చేయాలని బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతానికి వాటా పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. జనాభాలో సగభాగమైన బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నారని బీసీల హక్కుల కోసం అనేక పోరాటాలు చేస్తున్నామన్నారు. ఈ నెల 16న హుజూరాబాద్‌లో ఒక రోజు నిరాహార దీక్షను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా భారతీయ భాషా దివస్

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 12: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రముఖ కవి, బహు భాషావేత్త సుబ్రహ్మణ్య భారతి పుట్టినరోజును పురస్కరించుకొని భారతీయ భాషా దివస్ గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దేశంలోని వివిధ సంప్రదాయ వస్త్రధారణలతో అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుమల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి బీ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని భాషలకు మూల భాష సంస్కృతం అని తెలిపారు. ప్రాంతీయ భాషలతో పాటు ఇంగ్లిష్ తప్పనిసరిగా నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. హెచ్ఎం తిరుమల మాట్లాడుతూ, భారత దేశంలో అధికారికంగా 22 భాషలు ఉన్నపటికీ 120పైగా భాషలు, 1500పైగా మాండలికాలు వాడుకలో ఉన్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు

పత్తి సాగుపై అధికారులకు అవగాహన

కలెక్టరేట్, డిసెంబర్ 12 : అధిక సాంద్రత పద్ధతిలో పత్తిసాగుపై వ్యవసాయాధికారులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నగరంలోని కృషి భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వ్యవసాయాధికారులు, విస్తరణాధికారులకు వివిధ అంశాలపై జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి పత్తి సాగు విధానంలో పాటించాల్సిన మెలకువలు తెలిపారు. జీఎన్ఎన్‌సీసీ ప్రధాన కార్యదర్శి జీ విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ, అధిక సాంద్రత పద్ధతి పత్తిసాగుతో పాటు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, పత్తి మొక్కను నేలలో కలియదున్నే విధానంపై వివరించారు.

గెలుపోటములు తర్వాత.. సహ